సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 02, డిసెంబర్ 2024 పేజీలు - 8




## జూనియర్ జడ్జిగా ఎంపికయిన తేజస్వినికి పలువురి అభినందనలు

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన నూతనగంటి ఈశ్వర్-మంగల కుమార్తె నూతనగంటి తేజస్విని జాతీయ మానవ హక్కుల సమితి సభ్యులు రామావత్ తుకారాం నాయక్, బచ్చనబోయిన అనిల్ యాదవ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డా.రామావత్ రమేష్ బాబులు కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానం చేసి, పుష్ప గుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనగంటి తేజస్విని జడ్జిగా ఎంపిక కావడం కుటుంబ సభ్యులకే కాకుండా విద్య నేర్పిన గురువులకు,పాఠశాల యాజమాన్యానికి, మన కొండమల్లేపల్లి మండలానికి కి పేరు తెచ్చినందుకు అభినందనలు తెలిపి ప్రతి ఒక్కరూ నూతనగంటి తేజస్విని ని ఆదర్శంగా తీసుకొని వారు ఎంచుకున్న మార్గాలలో ఎదగాలని తెలిపారు.

# విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాలలో భాగంగా పోచంపల్లి మండల విద్యాధికారి పి.ప్రభాకర్ గారి ఆధ్వ ర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యా ర్థులకు వ్యాసరచన పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పోచంపల్లిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానోత్సవంతోపాటు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. మండల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించవలసిందిగా మండల విద్యాధికారికి సూచించారు. విద్యార్థులకు గణితానికి సంబంధించిన ప్రశ్నలు వేసి వాళ్ళు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందడం జరిగింది. విద్యార్థులు మరింత ఉన్నతంగా రాణించాలని తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మండల తహసిల్దార్ మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ఎం ఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు మనోహర్, కరుణాకర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కోమటిరెడ్డి ప్రతిక్ రెడ్డి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

### వేముల వీరేశం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పేదలకు, చదువుకునే విద్యార్థులకు సహాయం చేయడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. ఆదివారం ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ టోర్నమెంట్ కు వారు ముఖ్య అతిథిగా హాజరై నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు, పేద విద్యార్థులకు సహాయం చేయడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ ముందుంటారని అన్నారు. జిల్లా అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన తనయుడు ప్రతీక్ రెడ్డిని కోల్పోయిన తర్వాత ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు సహకారం అందిస్తూ వారిలో తన కొడుకుని చూసుకుంటున్నాడని అన్నారు. ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంలో కోమటిరెడ్డి బ్రదర్స్ మంచి మనసున్న మహోన్నత వ్యక్తులని కొనియాడారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ సేవకు మారుపేరుగా నిల్చారని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో మంది పేదలకు, పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. మిగతా 9లో

# శ్రీ స్వర్ణగిరీషుడి తిరువీధి ఉత్సవం

భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములువేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అమావాస్య సందర్భంగా లోక కళ్యాణం కోసం స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ సుదర్శన నారసింహ హోమం విశేషంగానిర్వహించారు. ఉదయం 10:30 నుండి 12:00 వరకు జగదేక సార్వభౌముడైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణోత్సవంలో



వరంగల్ వాస్తవ్యులు శ్రీ %వీ% జితేందర్ గారు సకుటుంబ సపరివార సమేతంగా పాల్గొన్నారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనందపరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు4000మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పితృదేవతల తృప్తి కొరకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 21 అడుగుల ఎత్తు గల అఖండ వైకుంఠ నారాయణ మోక్ష దీపాన్ని ప్రతిష్టించడం జరిగింది. కార్తీక మాసం ఆరంభం నుండి ప్రతిరోజు భక్తులు అఖండ వైకుంఠ నారాయణమోక్ష దీపారాధన లోఅధిక సంఖ్యలో పాల్గొనుచున్నారు. 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాళేరు వెంకటేశం, వెంకటరమణ రావు ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రిపదవి ఇవ్వాలని భువనగిరి మార్కెట్‌కమిటీ వైస్ ప్రెసిడెంట్ బైసు రాజేష్‌పైలెట్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు అపర భగీరథుడు,పేదల పెన్నిధి, సొంత నిధులతో వాటర్‌ఫిల్టర్‌లద్వారా ఆలేరు ప్రజల దాహార్తిని తీర్చి, కష్ట సమయాలలో నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజాసేవకే అంకితమైన బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇచ్చి మరింత బాధ్యత పెంచినట్లయితే ఆలేరు నియోజకవర్గ సమస్యలకు మరింత పరిష్కారమయ్యే అవకాశంముందన్నారు.

# పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య అలియాస్ పోలీసు కిష్టయ్య వర్ధంతి కార్యక్రమాన్ని కోదాడలోని ఎల్ఐసి ఆఫీసు వద్ద ఉన్న పోలీస్ కిష్టయ్య చౌరస్తానందు కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ పట్టణ సీఐ టి.రాము, మలిదశ ఉజామకారుడు రాయపూడి వెంకటనారాయణ హాజరై కృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పించార. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం కన్వీనర్ మూసి శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసు కిష్టయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి అని కోరారు. ఆదేవిధంగా ప్రస్తుత శాసన సభలో ముదిరాజు శాసనసభ్యుడిగా ఉన్న వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కి మంత్రి పదవి ఇవ్వాలి అని, స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్ జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజు నాయకులకు రాజకీయంగా పోటీ చేసే అవకాశం కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఎల్ఐసి ఆఫీసు వద్ద ఉన్న చౌరస్తా అని పోలీసు కిష్టయ్య చౌరస్తాగా నామకరణం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారగండ్ల సత్తయ్య, అల్లి వీరబాబు, మూసి మట్టయ్య, తమ్మనబోయిన వీరబాబు, చిలక రమేష్, కంటూ నాగార్జున, గుండ్లపల్లి వెంకన్న, కాకి శ్రీనివాస్, నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం పెద్దలు కూడా పాల్గొన్నారు.

# మానవీయ విలువలను పెంపొందిస్తున్న హార్ట్ ఫుల్ నెస్ సంస్థ

కోదాడ, మేజర్‌న్యూస్ : శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హార్ట్ ఫుల్ నె స్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా మానవీయ విలువలను పెంపొందిస్తుందని ఆ సంస్థ జోనల్ కోఆర్డినేటర్ సిహెచ్.శివ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర బండపాలెంలోని మామిడి తోటలో నిర్వహించిన వనభోజన కార్తిక సమారాధనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సంస్థ ఆధ్యాత్మిక చింతన. ధ్యానంతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు నైతిక విలువలతో సన్మార్గంలో నడిచేందుకు ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని అంతరించిపోతున్న వృక్షజాతులను పున రుజ్జీవింప చేసేందుకు సంస్థ చర్యలు చేపడుతుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల మాట్లాడు తూ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలతో మానసిక ఒత్తిడిని అధిగమించి ప్రశాంత జీవనం కొనసాగించేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కోఆర్డినేటర్ డాక్టర్ శివరాం ప్రసాద్, సీనియర్ ప్రిసెప్టర్ డాక్టర్ రామారావు, కనకదుర్గ, లక్ష్మీ నరసింహ చార్యులు, నారాయణరెడ్డి, చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, రామారావు, పాండురంగారావు, అభ్యాసులు, చిన్నారులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన నాయకులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి యాదవ్ లు ఆదివారం చైర్మన్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఉన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సుతారి మేస్త్రీలు, పెయింట్ యూనియన్ సభ్యులు, మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్ ను ఘనంగా శాలువాలతో సన్మానించారు.

# బూత్ కమిటీ అధ్యక్షుల ఎంపిక

## పిల్లి రామరాజు యాదవ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన 28వ పక్కీరు రాంరెడ్డి 27వ గుండెబోయిన సత్యనారాయణకు శుభాకాంక్షలు.



# రేషన్ బియ్యం అమ్మితే కఠిన చర్యలు

## చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలో ఎవరైనా రేషన్ బియ్యం అక్రమంగా అమ్ముతే కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్ఐ భీమనమోని యాదయ్య తెలిపారు. నర్సర్లపెల్లి గ్రామ శివారులో రోడ్డుపైన వాహనాలు తనిఖీ చేయుచుండగా మారుతి ఈకో వ్యాన్లో అక్రమంగా 10 క్వింటాల పిడిఎస్ రైసును తరలిస్తున్న జేనిగల మహేష్ తండ్రి పర్వతాలు వయసు 35 సంవత్సరాలు ఎక్కువ పెల్లి గ్రామం, కర్తల మండలం, రంగారెడ్డి జిల్లా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.

# పోలిశెట్టి ఆర్థిక చేయూత

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ 15వ వార్డ్ నిరుపేద కుటుంబంనికి చెందిన కీ"శే"బల్ల సిద్ధి రాములు అనారోగ్యంతో భాధపడుతూ చనిపోవడం జరిగింది. మాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ వారి మృతదేహానికి పూలమాల వేసి నివ్వలు అర్పిచి వారి కుటుంబం సభ్యులు ఐయినా కొడుకు బల్ల స్వామికీ పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/-రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. భవిష్యత్ వారి కుటుంబం సభ్యులకు అని విధాలుగా పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా సహాయం కార్యక్రమలు చేస్తామని తెలియ జేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం పత్తి రమేష్, వస్తుపుల అభినేయ, శ్రవణ్, సాయి, నిఖిల్, నగేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాజాత బృందం అవగాహన

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలపై ఆదివారం తుంగతుర్తి మండలంలోని మొండికుంటతండా, కేశవాపురం, గానుగుబండ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కళాజాతా నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్, స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలపై కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్, డప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మంజుల, రాధ, శిరీష, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో పడి విద్యార్థి మృతి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి మండలంలోని శాంతినగర్ గ్రామంలో ఉన్న సమీకృత బాలుర వసతిగృహంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి గుగులోతు తిరుమలేష్ వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పలువురు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సెలవు రోజు కావడంతో హాస్టల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగి తన సొంత పొలంలో పని చేయించుకునేందుకు తిరుమలేశుని తీసుకెళ్లినట్లు సమాచారం. పొలంలో పనిచేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో కాలు జారిపడినట్లు సమాచారం. కాగా విద్యార్థి సొంత గ్రామం చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామంగా తెలుస్తుంది. పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.

# ఆర్యవైశ్యుల అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద ఆదివారం యాదగిగుట్ట స్థానిక ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ముందుగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పూజ చేసి అన్నప్రసాధాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వచ్చిన యాదగిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి భక్తులకు, ప్రయాణీకులకు, స్థానికులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

# పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెంటమర్తి మాధవ రెడ్డి జమున ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంటపర్తి మాధవరెడ్డి జమున దంపతులను సన్మానించి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో ప్రముఖులు మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పాల్గొన్నారు.

# తోటి స్నేహితులతో కలిసి మానవత్వం చాటుకున్న రావుల రమేష్

## – చేయి చేయి కలిపి స్నేహితునికి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన ఆకారపు లక్ష్మణ్ అనారోగ్య సమస్యలతో ఇటీవల మరణించారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో తన కుటుంబ సభ్యులు కూడా అనారోగ్య సమస్యలతో సతమవుతమవుతున్నారు. విషయం తెలుసుకున్న తనతో చదువుకున్న తోటి మిత్రులందరూ కలిసి ఆదివారం తమ వంతు ఆర్థిక సహాయంగా లక్ష్మణ్ కుటుంబానికి రూ.26, 500/- రూపాయలను అందించారు. అలాగే గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ లక్ష్మణ్ కుటుంబ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చి తమ వంతుగా మానవత్వంతో రూ. 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామ నాయకులు, స్నేహితులు, టేకుమట్ల శ్రీరాములు, నగేష్, నాగరాజు, నవీన్, వెంకటేష్, ఆకారపు రాము మల్లేష్, వనం సాయి, వరికుప్పల రమేష్ పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పరిషత్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అవుతున్న సందర్భంగా బ్రాహ్మణ పరిషత్ ను ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారపరాజు వెంకటేశ్వర రావు కోరారు. ఆదివారం పట్టణంలోని కల్వకొలను ప్రసాద్, సుధాకర్ తోటలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణసంఘ కార్తీక వనభోజనా లలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ దంపతులచే సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, అభిషేకాలు నిర్వహించారు. వేదం చదివే విద్యార్థులకు బహుమతులు అందించారు. బ్రాహ్మణ ప్రముఖులకు పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. మహిళలు విశేషంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్రాహ్మణ సంఘ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా నారపరాజు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ముడుంబ దామోదరాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా దూళిపాల రామకృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శిగా బొబ్బిళ్ళపాటి శేషగిరి రావు, కోశాధికారిగా భువనగిరి శ్యాంసుందర్, మహిళా అధ్యక్షురాలుగా ఉమా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వూరే రామ్మోహన్ రావు, మంత్రిప్రగడ సుందరరాఘవ రావులు వ్యవహరించారు. కార్యక్రమంలో కల్వకొలను ప్రసాద్, సుధాకర్, కూనపులి చలపతిరావు, జగదీష్, చంద్రప్రసాద్, అరుణ్ కుమార్ దేశముఖ్, అప్పారావు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన ఓర్సు సురేష్, ఓరుగంటి యాదయ్యలు ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఓర్సు సురేష్‌కు రూ.39000/-లు ఓరుగంటి యాదయ్యకు రూ.24000/లు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ది దారుల ఇంటికి వెల్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు లింగస్వామి, కూతాటి బిక్షమయ్య, మందుల, అంజయ్య, అరెకంటి పాపయ్య, వల్లూరి యాదయ్య, బొల్లం యాదగిరి, ఎల్లంకి రమేష్, కరెళ్ళ యాదగిరి, ఆయుతగొని నగేష్, అద్దంకి రామలింగం, ఓర్స్ వెంకన్న, సీపీఐ నాయకులు మునుగోటి దయాకర్, మందుల పాండు, కిరణ్, బిక్షమయ్య పాల్గొన్నారు.



# వనభోజనాలతో ఆధ్యాత్మికత స్నేహాభావం

## – ఘనంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనబోజనాలు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : కార్తీక వనభోజనాలతో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యత స్నేహ భావాలు పెరుగుతాయని మాజీ సర్పంచ్ కోటా సూర్య ప్రకాశరావు, ముత్తినేని వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు పారుపల్లి శేఖర్, కౌన్సిలర్ కోట లక్ష్మినర్సింహారావులు అన్నారు. ఆదివారం పట్టణంలోని కేఎల్ఎన్ రావు మామిడి తోటలో కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనబోజన మహొత్సవం నిర్వహించారు. కమ్మసేవా సంఘం మహిళలు ఉసిరిచెట్టు, తులసి చెట్టుకు, శివపార్వతులకు ,విష్ణువు కు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా పూజలు జరిపారు. కార్తీకదీపం వెలిగించి దీపారాధన చేశారు. కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, వివిధ రకాల ఆటలు పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ కమ్మ కులం అంటేనే పదిమందికి సాయం చేసే కులం అని అన్నారు. కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్తీక వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ కమ్మ కులస్తులందరిని ఒక్క తాటిపైకి తెస్తున్నామన్నారు. పట్టణంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు. ఈ సంధర్భంగా పలువురిని సన్మానించారు. అనంతరం సామూహికంగా కార్తీక భోజనాలు చేశారు. కార్యక్రమంలో అట్లూరి మంజుల హారిబాబు, డా. శివప్రసాద్, డా సునీల్ కుమార్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు, కమ్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గణిత పట్ల ఆసక్తి పెంచుకోవాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని హెచ్ఎం నలబోలు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ పాఠశాలలో గణిత టాలెంట్ నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కాగా ఈ పరీక్షల్లో మండలంలోని బూరుగడ్డ జడ్.పి.హెచ్.ఎస్‌కు చెందిన తెలుగు మీడియం విద్యార్థులు విద్యార్థులు శ్రావ్య, సందీప్‌లు ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వారిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంచుకుంటే విజయాలు సులభంగా సాధించవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలవాల మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ముగిసిన ఐదు రోజులు వర్క్ షాప్



కోదాడ, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజులపాటు జరిగిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎంబె డేడ్ సిస్టం అనే అంశంపై ఈసీఈ విద్యార్థునులకు వర్క్ షాపు ఆదివారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఈ వర్క్ షాప్‌ను విశిష్ట ఇనావేటర్స్ ప్రతినిధి అయిన సందీప్ విద్యార్థులకు ఐదు రోజుల పాటు నిర్వహించారని, ఈ వర్క్ షాప్‌లో విద్యార్థులు 10 రకాల కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం జరిగిందని, విద్యార్థులు క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడం, నూతన ఆవిష్కరణను ఎలా అభివృద్ధి చేయాలో ఈ వర్క్ షాప్ ద్వారా పూర్తిగా నేర్చుకోవడం జరిగింది అని తెలిపారు. ఇలాంటి వర్క్ షాపులను కళాశాల నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, విభాగాధిపతి నరేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేరళలో మహిళా ఎమ్మెల్యేల సదస్సులో పాల్గొన్న పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కేరళలో మూడు రోజులపాటు జరిగిన మహిళా ఎమ్మెల్యేల సదస్సులో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం జరిగిన చివరి రోజు సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.

# శివయ్యకు అన్నాభిషేకం

## రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కార్తీకమాసం చివరి ఆదివారం సాయంత్రం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివయ్యకు ఘనంగా అన్నాభిషేకం చేశారు. వేద బ్రాహ్మణులు ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు పూజ నిర్వహించారు. వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అన్నాభిషేకం తర్వాత కార్తీకదీపం, పోలీ స్వర్గం, దీపాలు నీళ్లలో వదిలివేయడం, పూజా కార్యక్రమం నిర్వహించారు. రైతులు శ్రీకాంత్ శర్మ, పాండియన్, మహిళలు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా వంశీ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా మండలంలోని మహదేవపూర్ గ్రామానికి చెందిన పచ్చిమట్ల వంశీ గౌడ్‌ను నియమించారు. ఆదివారం బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివకుమార్ వంశీ గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంశీ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞులు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని, విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా, నాయకులు చేమ వెంకటేష్, ప్రభాకర్, ఆకుల సాయికుమార్, ఉమా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ తరాలకు క్రీడలు ఎంతో ప్రాముఖ్యం





భువనగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు క్రీడలు ఎంతో ప్రాముఖ్యం అని సువాలి ఈస్టేట్ చైర్మన్, న్యూ డై మిషన్ స్కూల్ డైరెక్టర్ పులిమామిడి సుభాష్ రెడ్డి, విద్యార్థులకు సూచించారు. ఆదివారం సిబిఎస్ఈ క్లస్టర్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన క్రికెట్ ఆటల పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల విద్యార్థి రామ్ చరణ్ 63 రన్‌లు,13 ఫోర్లు 5 క్యాచులతో బెస్ట్ ఆఫ్ ప్లేయర్గా అవార్డు అందుకున్నాడు. మొదటి బహుమతిగా యాదగిరిగుట్టకు చెందిన వైష్ణవి స్కూలుకు చెందిన విద్యార్థులు ఘన విజయాన్ని సాధించుకున్నారు. రెండో బహుమతిగా ఎస్టీ ఎలిజిబెత్ స్కూల్ విద్యార్థులు కరుణాకర్ టీం కెప్టెన్‌గా వ్యవహరించి ఎల్లోజు రాజేశ్వర్, అక్షయ్, చాకచక్యగా వ్యవహరించగా రెండో స్థానాన్ని దక్కించుకున్నారు. సుగాలి ఈస్టేట్ చైర్మన్ పులిమామిడి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా కప్, పథకాలను అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి ,ధ్వితీయ స్థాయిలో గెలుపొందడం పట్ల విద్యార్థులను సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి, డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వేతా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రూపాలి బిదారి, పీఈటీలు నరేష్ లక్ష్మి రమేష్‌లు ఉపాధ్యాయులు, తమ పిల్లలు ఆటల పోటీలలో పాల్గొని విజయం సాధించినందుకు తల్లిదండ్రులు అభినందించారు.

# విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సంఘం ఎన్నికలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సంఘంలో వడ్లకొండ ఉపేంద్ర ఆచారి అధ్యక్షతన ఎన్నిక లు నిర్వహించారు. అధ్యక్ష పదవి పోటీకి ముగ్గురు నిలబడగా చెన్నోజు నరేంద్ర చారికి 64 ఓట్లు వచ్చాయి. నరేంద్ర చారి 01-12-20 24లో సంఘ అధ్యక్షులుగా ఎన్నుకోబడి 01-12-24 రోజున పదవి బాధ్యతలు తీసుకున్నారు. పలువురు సంఘ సభ్యులు నూతన అధ్యక్షుని శాలువా పూలమాలలతో సత్కరించారు. యాదాద్రి జిల్లా జర్నలిస్టులు కూడా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపేంద్ర చారి, పాములపర్తి లక్ష్మీనారాయణ, సత్యనారాయణ చారి, కూరెళ్ళ మల్లేశం చారి, కటక మోజు నరసింహ చారి, జ్ఞానేశ్వర చారి, పులిమామిడి కనకాచారి, భరత్ సాయి, చరణ్ దితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : గంజ్ మార్కెట్ యార్డ్‌లో శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 12వ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి పడిపూజ కార్యక్రమంలో స్వామివారి కలశ పూజ, స్వామివారికి పంచామృత అభిషేకాలు మరియు పడి మెట్టు దీపాలు వెలిగించి శ్రీ అయ్యప్ప స్వామి వారికి పడిపూజ అంగరంగ వైభవంగా కనులపండగల నిర్వహించారు. ఇట్టి పూజ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి పూజా కార్యక్రమానికి సుమారు 2300 అయ్యప్ప స్వాములు, భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంషెట్టి వెంకటేష్, వైస్ చైర్మన్ మాయ దశరథ, కౌన్సిలర్ చెన్న స్వాతి - మహేష్, తంగాలపల్లి శ్రీవాణి - రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ ముదిరాజ్ 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో పలువురు కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, పడాల యాదగిరి, గుడిసె శీను, అన్నెబోయిన అనిల్, పడాల రమేష్, గంధసిరి హరి నాగరాజు, గుండబోయిన పవన్,బండారి లక్ష్మయ్య, నిద్ర వీరయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మైనార్టీ గురుకుల పాఠశాలను విద్యా కమిషన్ బృందం ఆకస్మిక తనిఖీ

కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల విద్యాసంస్థల్లోని స్థితిగతులను అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సందర్శిస్తుందని విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఆర్డిఓ సూర్య నారాయణతో కలిసి పరిశీలించారు. పాఠశాలలో భౌతిక వసతులు తరగతి గదులు విద్యా బోధన విద్యార్థుల్లో ఉన్న ప్రమాణాలు పాఠశాల హాస్టల్ భవనం కిచెన్ రూమ్ డైనింగ్ హాలు భోజనం నాణ్యత మెనూ వివరాలు తదితరా అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు గురుకుల విద్యాసంస్థల్లో స్థితిగతులను అధ్యయనం చేసేందుకు విద్యా కమిషన్ను నిర్దేశించిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థితిగతులను పరిశీలించి వాటిని మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను హాస్టల్ వసతి భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా వేతనాలు పెంచాలని పాఠశాలలోనే కార్మికులు విద్యా కమిషన్కు వినతి పత్రం అందజేశారు రోజు ఒకే రకమైన పండును



ఇస్తున్నారని విద్యార్థులు కమిషన్ సభ్యులకు తెలపగా రోజుకో రకమైన పండును ఇవ్వాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ సూర్యాపేట విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జనార్ధన్ శ్రావణ్ కుమార్ ప్రిన్సిపాల్ మాధురి శర్మ ఉపాధ్యాయులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందున స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులు వ్యతిరేకంగా పనిచేస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లతో కలసి ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరు కాపులకు కార్పొరేషన్ ప్రకటించిన ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కార్పొరేషన్ బదులుగా సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు కాపులకు చెప్పడం శోచనీయమన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అమలుచేయకపోవడం సరికాద న్నారు.కాపు కార్పొరేషన్ సంబంధించి జీవోను కూడా విడుదల ఎనిమిది నెలలు గడిచిన అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ కూడా మోసం చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మున్నూరు కాపుల ఆదుకుంటామని ప్రకటించారని తెలిపారన్నారు. తెలంగాణలో మున్నూరు కాపులు 60 లక్షల మంది ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో కాపులను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మున్నూరు కాపులకు ఎమ్మెల్యే టికెట్ల విషయాలు అన్యాయం చేశారని ఆవేదన చెందారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు ఉండగా ఇప్పుడు అసెంబ్లీలో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా మున్నూరు కాపులను అణగ దొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. జనాభా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో టికెట్లు కేటాయించకుండా కాపులను నిర్లక్ష్యం చేశారన్నారు. మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తేనే వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. మున్నూరు కాపులు తెలంగాణలో రాజకీయ బలమైన శక్తిగా ఏర్పడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో పదవీకాలం పూర్తయిన జిల్లా కమిటీలను కొత్తగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గ్లోబల్ అసోసియేషన్ ఫౌండింగ్ మెంబర్ రజనీకాంత్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు, లీగల్ సెల్ కన్వీనర్ ఊస రఘు, వుసా రవి, గాలి శ్రీనివాస్ నాయుడు, జిల్లా ఎన్నికల పరిశీలకులు చదల సత్య నారాయణ, వెంకటేశ్వర్లు, ధనంజయనాయుడు, అంబటి నాగేశ్వరరావు,వుసా పురుషోత్తం, శ్రీనివాసు, వెంకన్న పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. మండలంలోని బోటిమీది తండా, బోయిన్‌పల్లి,ప్యారారం, సోలిపేట ప్యారారం, చీకటిమామిడి,మాచన్‌పల్లి, మర్యాల గ్రామాలలో గ్రామాలలో బీజేపి మండలపార్టీ అధ్యక్షుడు చిమ్ముల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ నుండి విముక్తి జరిగిందనుకుంటే కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. రెండు పార్టీలతో



విసుగుచెందిన ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. 2029లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి బిజెపి కార్యకర్త సైనికుడిలా పని చేసి కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతూ ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా సహాప్రముఖ్ ఏలె చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వేముల నరేష్, నాయకులు జగ్గర్ల ఆనంద్‌గౌడ్, గుండ్లగోపాల్, ఈశ్వర్‌గౌడ్, గుర్రం ప్రవీణ్‌రెడ్డి, నరేష్‌చారి, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ









నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని చన్నీళ్ల సోమయ్య, వెంకటేష్ స్వాముల స్వగృహంలో హరిహరసుతుడు అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమంలో భాగంగా కోలాటాలు, భజనలు, నృత్యాలు చేస్తూ, అయ్యప్ప గీతాలను ఆలపిస్తూ స్వామివారిని ఊరేగింపుగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుండి పడిపూజ కార్యక్రమం నిర్వహించే స్వామి ఇంటి దగ్గరకు తీసుకువెళ్లారు.అనంతరం మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి, అయ్యప్ప, శివ మాల ధారణ స్వాములచే ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, అభిషేకాలు,అంగపూజ, అష్టోత్తర శతనామావళి, పంచామృతాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు లింగాల మల్లేష్ స్వామి, లింగాల రామచంద్రయ్య,వెంకటయ్య, వెంకన్న, అనంతుల లింగమూర్తి, ఆంజనేయులు,నారగాని యాకస్వామి, పసుల రవి యాదవ్,జలగం వెంకటేశ్వర్లు, నారగాని రాజేష్,శీలం మధు,గుండా భరత్, అనంతుల సోమయ్య,వెంకన్న,దేవరకొండ మహేష్, లింగాల లోకేష్, కొంద్ర లింగారెడ్డి, అనంతుల సతీష్, తదితర స్వాములు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ప్రతిష్టించిన శ్రీ సంతాన సోమలింగేశ్వర స్వామివారికి ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, రాహు కేతువుల పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బాచిమంచి కొండయ్య, అనంతలక్ష్మి, చిట్యాల అమర్నాథ్ రెడ్డి ధనలక్ష్మి,మల్లికార్జునరావు, ప్రియాంక, సూర్యనారాయణ, రమేష్,వెంకటేశ్వర్లు, నరసింహచారి,అరుణ పాల్గొన్నారు.



# సింహ గర్జన సభకు తరలి వెళ్లిన నాయకులు



కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో ఆదివారం జరిగిన మాలల సింహగర్జన సభకు కోదాడ పట్టణం నుండి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పిడతల శ్రీను ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మాలల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ క్రిమిలేయర్ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపే రాజకీయ పార్టీలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. సమావేశానికి తరలి వెళ్లిన వారిలో జిల్లా కార్యదర్శి లచ్చుమల్ల రామ్మోహన్ రావు,కామల్ల ప్రవీణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజర్ లచ్చిమల్ల అంజి, నాగార్జున,రామ్ మోహన్ రావు, కొండయ్య,కామల్ల శ్రీనివాసరావు,గొర్రె ముచ్చు రవి, ఎల్.కృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలం గోడకండ్ల, నర్సర్లపెల్లి నుండి హాలో మాలల ఛలో



హైదరాబాద్ మాలల సింహ గర్జన సభకు బయలుదేరడం జరిగింది అని పంబలి వెంకటయ్య అన్నారు. ధార యాదయ్య, నల్లవెల్లి బిక్షమయ్య, వెంకటయ్య, నరేష్, సోమయ్య, వలబోతు యాదగిరి, బీరెల్లి పెద్దయ్య,గిరిబాబు, మహేష్, దేవేందర్, నారిమల్ల భూపాల్, ఒడిస్సా సురేష్, గంటెల వెంకటయ్య తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి హైదరాబాద్కు బయలుదేరారు.

**మునుగోడు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలలు సత్తా ఎంటో చూపించడానికి




సికింద్రాబాద్‌లో ఆదివారం నిర్వహించ తలపెట్టిన మాలల సింహగర్జనకు వెళ్ళుటకు మునుగోడు మండలం నుండి వివిధ గ్రామాల నుండి ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్కరు చొప్పున మండల కేంద్రానికి చేరుకున్నారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు బస్టాండ్ నుండి ర్యాలీ తీస్తూ మధ్యలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హైస్కూలు వరకు ర్యాలీ తీశారు. అనంతరం మునుగోడు మండలం నుండి అధిక సంఖ్యలో మాలలు సింహగర్జనకు బయలుదేరారు. ఈ కార్యక్రమములో మాలమహానాడు నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, పెరుమాల్ల ప్రమోద్ కుమార్, జంగిలి నాగరాజు, నీరుడు రాజారాం, ముచ్చపోతుల నర్సింహ, వడ్డేపల్లి దుర్గ ప్రసాద్, ఇండ్ల నాగరాజు, పిట్టల రఘు,పిట్టల మనోహర్, అద్దంకి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభకు ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రం నుంచి మాలలు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ మేరకు బయలుదేరే ముందు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మద్దెల ముత్తయ్య, మద్దెల ప్రేమయ్య, చిలుకూరి రాజు, శాంతయ్య, ప్రవీణ్, సతీష్ పాల్గొన్నారు.



**హాలియా :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే







మాలల సింహ గర్జనకు బయలుదేరిన నల్లగొండ జిల్లా హాలియా మండలం మాలజాతి ముద్దు బిడ్డలు చింతగూడెంపాలెం, శ్రీనాథపురం, హాలియా మాలలు హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మీటింగ్‌కు బయలుదేరుతున్న మాలలు ఈ కార్యక్రమంలో జంగయ్యసారు. నామ లింగయ్య మోటమారి వెంకటేశ్వర్లు, డాక్టర్ అచుత్ రావు, కొల్లిమధు మండలి చెన్నయ్య, వాసుదేవ జంగాల శేఖర్, కొల్లి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.







**దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల్లోని అన్ని గ్రామాలలో మాలలు నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఏకల రాజారావు దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు, కన్వీనర్ బోయినీ చంద్ర మౌళి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు సుమారుగా 5,000 మంది మాలలు దేవరకొండ నియోజకవర్గం నుండి హైదరాబాద్ కు తరలి వెళ్లారు 2024 ఆగస్టు ఒకటో తారీకు నాడు ఎస్సీ వర్గీకరణ కనుకూలంగా సుప్రీంకోర్టు రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవచ్చు అని ఇచ్చిన తీర్పు కు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రంలోని మాలలు అందరు ఒక్క తాటి పైకి వచ్చి మాలలు చైతన్యం చేస్తూ సభలు సమావేశాలు నిర్వహిస్తూ కూడా ఎస్సీ వర్గీకరణ కాదు ఎస్సీ 15 శాతం రిజర్వేషన్ 25% పెంచాలని భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మేడ సైదులు బత్తుల దినకర్ డిండి మండలం మాల మహానాడు అధ్యక్షులు నారిమల మల్లేష్ బత్తుల దినకర్ మండల కన్వీనర్ నూనె ప్రసన్న కుమార్ దేవరకొండ మండల కో కన్వీనర్ చెన్నయ్య ఏ కుల అంబేద్కర్ గ్రామాల కన్వీనర్లు కోకన్వీనర్లు మాల మహానాడు నాయకులు బయలుదేరి వెళ్లారు.

**కొండమల్లేపల్లి :** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహ ఘర్జన



విజయవంతం చేయడానికి కొండమల్లేపల్లి నుండి మాలమహానాడు నాయకులు బయలుదేరడం జరిగింది. మాలల ఐక్యతను చాటడానికి మాలల చైతన్యం నాలు దిక్కులా తెలిసేలా సభను విజయవంతం చేయడమే మా లక్ష్యమని వారు పేర్కొనడం జరిగింది. సభకు తరలిన వారిలోఅనిమల్ల సురేష్, మేడిపల్లి శేఖర్, జాగటి శ్రీను, జాగటి జనార్దన్, చేపూరి రాజేష్ అనిమల్ల యాదయ్య, నాగటి యాదయ్య, యేకుల రాజు, అనిమల్ల అభిషేక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగుల దినోత్సవం మండల కేంద్రలో అధికారికంగా నిర్వహించాలని పెండింగ్‌లో ఉన్న వికలాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల మండల గౌరవ అధ్యక్షులు గన్న నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి వికలాంగులకి అందే విధంగా సమంత అధికారులు చర్యలు తీసుకోవాలని పెన్షన్లు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పెంచకపోవడంతో వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వికలాంగులకు ఎలాంటి శత్రువులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. వికలాంగుల పిల్లలకు అందించే సంక్షేమ పథకాలు అందరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇమ్మడి నటరాజ్, ప్రధాన కార్యదర్శి చేవూరి నర్సింహాలు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి

గుండాల తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కృష్ణయ్య ,15వ వర్ధంతి సందర్భంగా, మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నగర పు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న వారిని స్మరించుకోవడం వారి గురించి నేటి తరానికి తెలియజేయడం ఎంతైనా అవసరమని అన్నారు ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకునే విధంగా వారి వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు కిష్టయ్య ఆశయ సాధనలో నేటి యువత పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య కార్మిక సంఘం సభ్యులు.పొతర బొయిన సత్యనారాయణ, మండల, యూత్ అధ్యక్షులు యాటరాజు ,మండల కమిటీ సభ్యులు కాదరి లక్ష్మయ్య, ముదిరాజ్ సభ్యులు బండారు యాకన్న సొప్పరి రాజు, మహిళ ముదిరాజులు నల్ల లక్ష్మి పాల్గొన్నారు.



# ప్రతినిత్యం దైవ సేవలో నిమగ్నం అవ్వాలి

## – సుర్వి నర్సింహా గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రతినిత్యం దైవ సేవలో నిమగ్నం అవ్వాలని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా శనివారం సుర్వి నర్సింహా గౌడ్ -మంజుల, శైలేందర్ చారి హేమారాణి, పాక్షి ప్రవీణ్ నికిత దంపతులచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద దాతలు మాట్లాడుతూ హిందూ ధర్మంలో కులాలకు అతీతంగా అయ్యప్ప మాలధారణతో సమిష్టిగా గురుస్వాముల ఆజ్ఞతో ప్రతినిత్యం దైవ సేవలో నిమగ్నం అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్ ,చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, పెద్దగోని ఉష్కాగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి

## – నల్ల పర్వతాలు యాదవ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులునల్ల పర్వతాలు యాదవ్ తెలిపారు.చౌటుప్పల మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతుందని కొనియాడారు. ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. నాటి టిడిపి చేసిన అభివృద్ధి నేటి సభ్యత్వ కార్యక్రమం కు అనుహ్య స్పందన లభిస్తుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్, మండల కార్య నిర్వహణ కార్యదర్శి తడక కొటేశ్వర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్, ఎలకరాజు రంగయ్య, ఎర్ర అశోక్, నాయకులు ఉప్పుతోట రాములు,నూనె బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో 2కె రన్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మండల విద్యాధికారి ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి గురువారావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థులకు ఇంధన వనరుల అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు చౌటుప్పల్ తాశీల్దార్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ శ్రీనివాస్ ట్రినిటీ పాఠశాలల చైర్మన్ కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఆర్ఐ సుధాకర్ తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో

# చిన్నారులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని జై కేసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పొట్ట సత్యనారాయణ గౌడ్ కూతురు కొడుకుల నూతన పట్టు వస్త్రాఅలంకరణ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్ర సేనారెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి



కోదాద, మేజర్‌న్యూస్ : ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఎస్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ నందు ఎస్టియు సూర్యపేట జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వార్షిక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పిఆర్‌సిని వెంటనే ప్రకటించి నగదు రహిత వైద్య సేవలను అందించాలని ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ చెల్లించి 317 జీవో బాధితులు అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన బాధ్యతలను ఉపాధ్యాయుల నుండి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లాప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు,ఎస్టియు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్థిక కార్యదర్శి రూప్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బూర వెంకటేశ్వర్లు, గురువారెడ్డి, చేపూరి నరసింహారావు, గుండు ఆదినారాయణ, బెజవాడ శ్రీనివాస్, వివిధ మండలాల బాధ్యులు ఎం.నరసింహారావు, గొర్రె నాగరాజు, వి.చంద్రశేఖర్, ఎస్.కె కాసిం, సిహెచ్ శ్రీనివాస్, సురగాని లింగయ్య, నాగిరెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.యస్ నాయకుడుని పరామర్శించిన కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గుండె సంబంధిత వ్యాధికి స్టంట్ వేయించుకుని.. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ కార్యదర్శి కాసం శేఖర్‌ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, వార్డు ఇంచార్జ్ చైతన్య, గాదె వివేక్ రెడ్డి, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు వెంట ఉన్నారు.

# ఘనంగా పోలీస్ కృష్ణయ్య వర్ధంతి

## బొమ్మరాబోయిన కేశవులు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మలిదశ తొలి అమరుడైన పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన నల్గొండ జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు నల్గొండ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ వెలుగు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రం గడియారం వద్ద అమరవీరుల స్తూపం నీకు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ చిత్రపటం నికి పూలమాల వేసి ఘనంగా అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన వీరుడు పోలీస్ కృష్ణయ్య ముదిరాజు తెలంగాణ సాధించిన తర్వాత వారి విగ్రహాలను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు అదేవిధంగా ముదిరాజుల చిరకాల కోరిక బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ వారు మాట్లాడుతూ తెలంగాణ మల్లు దశ ఉద్యమకారుడు తొలి అమరుడు విద్యార్థి దశ నుంచి పోరాటం చేసిన మహానీయుడు వారు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాదని ఆందోళన ఆందోళన చెందుతూ వారి యొక్క టవర్ ఎక్కి వారి యొక్క తుపాకితో కాల్చుకొని అమరుడైన పోలీస్ కృష్ణకు జోహార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దలు కేశబోయిన శంకర్ ముదిరాజు, లోకనబోయిన రమణ ముదిరాజ్, వెలుగు యాదయ్య ముదిరాజ్ , పాముల అశోక్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండబోయిన రాములు ముదిరాజు, గుర్రంపోడు మండల అధ్యక్షులు జిల్లబోయిన యాదయ్య ముదిరాజ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ కోట్ల సైదులు ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కోట్ల సునీతా దేవి ముదిరాజ్, గీతా ముదిరాజ్, చామ్లేడు గ్రామ సర్పంచ్ మాజీ చాడ చక్రవర్తి ముదిరాజ్, బైరు బలరాం ముదిరాజ్, మాడుగుల పల్లి మండల అధ్యక్షులు తవిటి సైదులు ముదిరాజ్, గుండబోయిన లింగయ్య ముదిరాజ్, సిద్ధం వెంకన్న ముదిరాజ్, నిమ్మల సైదులు ముదిరాజ్, మర్రి శ్రీనివాస్ ముదిరాజ్, తోట మధు ముదిరాజ్, రాజు ముదిరాజ్, పాండు ముదిరాజ్, తదితర ముదిరాజ్ నాయకులు కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించారు.

# మృతదేహాన్ని సందర్శించిన పిల్లి రామరాజు యాదవ్



నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : నల్లగొండ పట్టణం ఓల్డ్ సిటీ వాస్తవ్యులు కి"శే కదారి వెంకన్న యాదవ్ మాతృమూర్తి నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్.

# నేడు శాలిగౌరారంలో ఉచిత వైద్యశిబిరం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం గ్రామ పంచాయితీ ఆవరణలో సోమవారం ఉదయం 9 గంటలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నల్గొండ వారు ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ తెలిపారు.అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు వచ్చి పరీక్షలు చేసి ఉచితంగా వైద్య శిభిరం లో మందులు అందజేస్తారని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ను ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సూర్య



# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తుల రద్దీ





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం. 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం,గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

### మంత్రి, ఎమ్మెల్యేల సహకారంతో

# కోదాడ నియోజకవర్గంలో రహదారులకు మహర్దశ

## నేడు కోదాడ నియోజకవర్గంలో మంత్రి, ఎమ్మెల్యేల పర్యటన

## సుమారు 150 కోట్లతో చేపట్టిన రహదారుల పనులకు శంకుస్థాపనలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో ప్రధాన రహదారులన్నింటికీ మహర్దశ పట్టింది. నేడు కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు సుమారు 150 కోట్లతో చేపట్టనున్న రహదారుల పనులను వారు నేడు ప్రారంభించనున్నారు. మోతే మునగాల నడిగూడెం కోదాడ పట్టణం రూరల్‌లలో సుమారు 150 కోట్లతో చేపట్టనున్న పలు రహదారుల పనులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఆదివారం ప్రకటన వెలిబుచ్చారు. ఉదయం 10 గంటలకు ఎన్‌హెచ్ 9 నుండి మోతే డబల్ రోడ్డు నిర్మాణం, 10.45 గంటలకు బరాకత్ గూడెం నుండి



కాగిత రామచంద్రపురం వరకు 20 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణం, శాంతినగర్ నుండి నడిగూడెం వరకు 25 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణం, రత్నవరం వరకు 16 కోట్లతో డబల్ రెండు నిర్మాణం, కోదాడ పట్టణంలో లారీ ఆఫీస్ నుండి కొమరబండ జంక్షన్ వరకు 18 కోట్లతో నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ పనులు, కోదాడ పట్టణంలో 8 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయ పనులకు, చను పల్లి నుండి అనంతగిరి వరకు 20 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభం, ఆకు పాముల లో 10 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రానికి శంకుస్థాపన పనులు చేపట్టినట్టు తెలిపారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజ్ఞప్తి చేయాలని కోరారు.

# మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

## - రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి 28 వార్డులలో ప్రణాళికలు పూర్తిచేయాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులను కోరారు.పట్టణ సమగ్రాభివృద్ధి కోసం మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిలు హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలో చేపడుతున్న ఇన్నర్ రింగ్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని,కోర్టు వివాదంలో ఉన్నటువంటి ఇండ్ల యజమానులను పిలిపించి వారితో మాట్లాడి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తయ్యాలా చూడాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి భేషజాలకు పోకుండా అభివృద్ధి విషయంలో అందరిని కలుపుకొని పోవాలని రాష్ట్రంలోనే హుజూర్ నగర్ మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వల్లపుదాసు కృష్ణగౌడ్,25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ సులువ చంద్రశేఖర్,యువనాయకులు పార సాయినాయుడు పాల్గొన్నారు.



# ఇష్టారాజ్యంగా గణపవరం రోడ్డు నిర్మాణ పనులు

- నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు
- రోడ్డుకు ఇరువైపుల ఉన్న కరెంటు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, చెట్లు తొలగించని వైనం
- తిలాపాపం తలా పిరికేడు
- పట్టించుకోని అధికారులు





మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని స్థానిక అండర్పాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి గణపవరం వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు వదిలి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. గణపవరం గ్రామం నుండి మునగాల గ్రామ శివారులో ఉన్న సాగర లిఫ్ట్ కాలువ వరకు 60 అడుగుల విస్తీర్ణంతో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రధానంగా మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ అండర్పాస్ బ్రిడ్జి నుండి సాగర్ లిఫ్ట్ కాలువ వరకు నూతనంగా నిర్మిస్తున్న డబల్ రోడ్డు సిసి రహదారి నిర్మాణ పనులు లోపభూయిష్టంగా ఉన్నాయని ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, చెట్లు ఇతర నివాస నిర్మాణాలను తొలగించకుండా, రోడ్డుకు ఇరువైపులా నూతనంగా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకుండా, పాత రోడ్డు పరిధిలోని నూతన రహదారి నిర్మాణ పనులు చేపట్టడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రతినిత్యం 4 మండలాలు 20 గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తుంటారు. అదేవిధంగా మండల కేంద్రంలో పాఠశాలలకు సుమారు 1000 మంది విద్యార్థులు, వందలాది మంది ప్రజలు, పలువురు అధికారులు ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తూ ఉండటారు. మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా ఉన్న గణపవరం రోడ్డు నిర్మాణ పనుల విషయంలో అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇతర నిర్మాణాలను తొలగించకుండా పాత రోడ్డు పరిధిలోని నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం పట్ల మండల ప్రజలు మండిపడుతున్నారు. కమ్యూనిస్టులు, ప్రజలు గత పది సంవత్సరాలుగా ఈ రహదారి నిర్మాణం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి సాధించుకున్న రహదారి నిర్మాణ పనుల విషయంలో కొంతమంది స్థానిక నాయకులు కాంట్రాక్టర్ కుమ్మక్కై రోడ్డు వెడల్పు చేపట్టకుండా రోడ్డుని సరిచేసి డబల్ రోడ్డుగా మార్చి చేతులు దులుపుకుని తిలాపాపం తల పిరికేడు పంచుకునే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ఇప్పటికే జాతీయ రహదారి ఫ్లై ఓవర్ నిర్మాణంతో వాణిజ్యపరంగా మునగాల ముఖ చిత్రమే మారిపోగా, మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా ఉన్న గణపవరం రోడ్డు వెంట మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ఆదర్శ పాఠశాల వసతిగృహం, ఎంపీడీవో కార్యాలయం, మహిళా సమైక్య, పశువైద్యశాలకు ప్రతినిత్యం వెళ్లే విద్యార్థులు ప్రజలు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా, ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనుల వెడల్పు విషయంలో అధికారుల అసత్వంతో సమస్య మరింత తీవ్రమయ్యే పరిస్థితి దాపరించిందన్నారు. తక్షణమే రోడ్డు వెడల్పు నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరు వైపులా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి డబల్ రోడ్డు సిసి రోడ్డు నిర్మాణంతో శాశ్వతంగా గణపవరం రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15 వ వర్ధంతినీ ఆదివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద మండల ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ్ల భాస్కర్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు జింకల బసవయ్య ముదిరాజ్ ,శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, జినుకల యాదగిరి ముదిరాజ్, పొనమోని సహదేవ్ ముదిరాజ్ ,చింతల రామచంద్రం ముదిరాజ్, జినుకల కుమార్ ముదిరాజ్ ,వనం అశోక్ ,జినుకల భాష ,వనం శ్రీనివాస్ ,చింతల యాదగిరి , చెక్క రమేష్,చెక్క గణేష్ ,చెక్క బసవరాజ్ ,చిలుక జనార్ధన్ ,చింతల రాములు, నరసింహ ,మల్లేష్ , కుమార్, రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జై శివాజీ యూత్ ఆధ్వర్యంలో సంకేత బోర్డుల ఏర్పాటు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మార్కండేయ నగర్ కాలనీలో జై శివాజీ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాలనీ సంకేతపు బోర్డు, రిక్వెస్ట్ బస్ స్టాప్ బోర్డులను ఆదివారము 9 వ వార్డ్ కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు లచే ప్రతిష్టాపన చేశారు. జై శివాజీ యూత్ అసోసియేషన్ వారు మట్లాడుతూ సమాజం అభివృద్ది కోసం ఎంతకైనా కృషి చేస్తామని, సామాజిక అభివృద్ధే మా జై శివాజీ యూత్ అసోసియేషన్ యొక్క లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జెల్ది నర్సింహ, జై శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన పోచంపల్లి రమణారావు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆదివారము తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి రమణారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిబ్లాక్ పల్లి గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల నరసింహ, ఉపాధ్యక్షుడు మీసాల కృష్ణ, పోచంపల్లి విక్రమ్, మీసాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచ్ 2006-07 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. నాటి పాఠశాల మధుర జ్ఞాపకాలను తరగతి గది పాఠ్యాంశాల అనుభవాలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదగటానికి చదువుతోపాటు చదువు నేర్పిన గురువులను కూడా గుర్తుంచుకోవటం వారి చూపిన మార్గదర్శక దారిలో నడవటం వల్ల గొప్పగా రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరకొండ అశోక్, ఏలే ఉమాశంకర్, దోర్నాల శ్రీనివాస్, దేవరకొండ దయాకర్ పూర్వ విద్యార్థులు రజిని, లలిత,శోభ, శ్రీలత,శ్రీవాణి, కవిత, ఝాన్సీ, సౌజన్య, స్వాతి, శ్వేత,తేజ, లక్ష్మి, భవాని, నాజియా, సరిత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ నూతన కార్యవర్గం ఎన్నిక



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నట్లు రాష్ట్ర బాధ్యులు క్రాంతి కుమార్, కంచర్ల మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అందరు ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ త్వరలో జరగబోయే సమ్మెకు అందరి ఉద్యోగులను ముందు నడిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షులుగా మెలుగూరి కృష్ణ, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులుగా కొండ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని రాజు, జిల్లా కోశాధికారి పుష్పలత, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గుమ్మల మంజుల, జిల్లా మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, జిల్లా ఉపాధ్యక్షులుగా లలిత, నాగయ్య, రాము, వెంకన్న రమేష్, వెంకట్జి, జిల్లా కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఉమాదేవి, సుజాత, మాధవి, సహదేవు, వెంకటేశ్వర్లు జిల్లా ప్రచార కార్యదర్శిగా నాగరాజు, బంటు రవి జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుజాత, వెంకట కృష్ణ, పరమేష్, గౌర సలహాదారులు, ముఖ్య సలహాదారులను ఎన్నుకున్నారు.

## కోమటిరెడ్డి ప్రతిక్ రెడ్డి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ఎంబిబిఎస్ విద్యార్థులతో పాటు ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందించడంలో వారిది గొప్ప వ్యక్తిత్వం అని అన్నారు. పేదలకు సహాయం అందించడంలో వారికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు ఉందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటి నుంచి క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా చదువుకునే ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయుతనందిస్తున్నాడని పేర్కొన్నారు. కాగా ,ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుంచి క్రికెట్ జట్లు రావడంతో విశేష స్పందన లభించింది. నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు, క్రికెట్ ఆర్గనైజర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఆంగోతు ప్రదీప్ నాయక్, బోనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, జూలకంటి శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్ బాబు,బొజ్జ శంకర్, ఇంతియాజ్, బోగరి ఆనంద్, ఏర్పుల రవి, ఆమేద్, చిన్నాల జానయ్య, మధుసూదన్ రెడ్డి, పున్న గణేష్, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, నాళ్ల వెంకటేశ్వర్లు, పారేపల్లి శ్రీనివాస్,ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, పిల్లి రమేష్ యాదవ్, ముత్తినేని శ్యామ్,ఎండి ఖలీల్, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, గుండగోని సాయి, వజ్జ రమేష్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, పేర్ల ఈశ్వర్, మహమ్మద్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, ఏర్పుల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పక్షపాతి గాంధీజీ ఫౌండేషన్

### - ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

### - డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు



చండూర్, మేజర్‌న్యూస్ : రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం ఆదివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పన్నెండవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ చొరవ కార్యాలయం మిలమిల

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం కొన్నేళ్లుగా రంగులు వేయకపోవడంతో కళావిహీనంగా మారింది. ఇటీవల బదిలీపై వచ్చి మండల తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన యాదగిరి చొరవ తీసుకొని కార్యాలయం గోడలకు రంగులు వేయించడంతో ఇలా మెరుస్తోంది. తహసిల్దార్ చొరవతో కార్యాలయం రూపురేఖలు మారడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌగౌరారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ గౌరవ అధ్యక్షులు ఇ.బాలరాజు( ఆకారం) తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని చిలుక డేవిడ్ ప్రార్థన మందిరంలో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా బోడ ఇశ్రాయేల్ (అడ్లూరు), ఉపాధ్యక్షుడిగా గాజుల రమేష్( భైరవుని బండ), ప్రధాన కార్యదర్శిగా కట్టగూరి లాజర్ (వల్లాల), సహాయ కార్యదర్శిగా మెలుకూరి అంబేద్కర్ (అంబారీపేట), కోశాధికారిగా పెరుమాండ్ల ఎలిషా (కొండారం), గౌరవ సలహాదారులుగా గుండ్లపెల్లి ఆశీర్వాదం(వల్లాల), చిలుక డేవిడ్ (శాలిగౌరారం), కన్వీనర్‌గా కుమారస్వామి(చిత్తలూరు), ఎలక్షన్ కమిషన్ ప్రతినిధులుగా సీమోన్ ( శాలిగౌరారం), హనోక్ (ఉట్కూరు), కార్యవర్గ సభ్యులుగా యేసురత్నం (గురజాల), యేసుపాదం(ఆకారం), అనిల్ (అడ్లూరు), దానియల్ (అంబారిపేట), యాకోబు( చిత్తలూరు), ప్రభుదాసు(మాదారం),ఇస్సాక్( ఆకారం) సభ్యులుగా ఎన్నికయ్యారు.

# విద్యార్థులు సీజనల్ వ్యాధులకు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి






సూర్యాపేట, మేజర్‌న్యూస్ : పాఠశాలలోని సదుపాయాలు, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యార్థినిలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని చదువే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ అభివృద్ధి బాటలో పయనింప చేస్తుందని అన్నారు. ఇమాంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను దత్తత తీసుకొని కొద్ది రోజుల క్రితం రూ. 10 లక్షల విలువ చేసే పరుపులను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. విద్యార్థులు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని సమాజం అభివృద్ధి చెందితే దేశం బాగుంటుందన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కేజీవిబీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు స్ప్రెడ్ ఇండియా,సువేన్ ఫార్మాసిటికల్ గ్రూప్స్ మరియు యువ అన్ స్టాపబుల్ ఆర్గనైజేషన్ వారి ఆర్థిక సహకారంతో రూ 7 లక్షలతో ప్రహరీ గోడ,ఆటస్థలం,ఆట వస్తువులు,కాంపౌండ్ వాల్ గేట్,పాఠశాల లైటింగ్ బోర్డు మొదలగు పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేయించడం జరిగిందని సుమారు కోటి 20 లక్షల రూపాయలు సంబంధిత శాఖ ద్వారా మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కేజీవిబి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వసతి గృహ ఆకస్మిక తనిఖీలో విద్యా కమీషన్ మెంబర్ చారకొండ వెంకటేష్, అశోక్, వివిధ హోదాల్లో ఉన్న ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుట్ట చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ దేవేందర్, తండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# డిఈఓ అశోక్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి



## – గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : పత్రిక విలేకరులపై దౌర్జన్యనికి పాల్పడిన సూర్యాపేట జిల్లా డీఈఓ అశోక్ కుమార్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు వెంకటేష్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఈవో పై విచారణ చేసి ఎందుకు చర్యలు తీసుకోవాలి. ఇన్చార్జి అధికారిగా చలామణి అవుతూ కార్పొరేట్ స్కూళ్లకు కొమ్ము కాస్తూ, భారీగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. జర్నలిస్టులు వార్తల వివరణ కొరకై కార్యాలయానికి వెళ్తే, వారిపై దౌర్జన్యానికి పాల్పడడం దారుణమన్నారు. ఇలాంటి అధికారి పై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, విద్యా శాఖ ఉన్నతాధికారులు స్పందించి డీఈవో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో గిరిజన శక్తి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన, పాటల పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎయిడ్స్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. వ్యక్తిగత శుభ్రత, క్రమశిక్షణ,నైతిక విలువలను పాటిస్తూ మంచి పౌరులుగా ఎదగాలన్నారు. విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి, డిస్టిక్ జోన్ చైర్ పర్సన్, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, పెంచికల్ దిన్నె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాస్ రావు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, యంఎల్ హెచ్ఓ శ్రీవిద్య, స్టాఫ్ నర్స్ పుష్ప, క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, శ్రీను, ఉపాధ్యాయులు రామానుజన్,కట్ట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో

# టిడిపికి పూర్వ వైభవం

## రేగు బాల్ నరసయ్య

రాజాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని ఆలేరు నియోజకవర్గం సమన్వయకర్త, భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యుడు రేగు బాల్ నరసయ్య అన్నారు.రాజపేట మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు సభ్యత్వాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్,తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్,ఎడపెల్లి సత్తయ్య,నాయకులు డాక్టర్ నీల కనకయ్య,కల్లూరి మల్లారెడ్డి, గొల్లేని ఐలయ్య, కొత్త నరసింహులు,ఎర్ర కిష్టయ్య, జెట్ట బీరప్ప,శీతల సిద్ధులు, వేముల సత్తయ్య,షేక్ కాసిం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు, 66 మోసాలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారెంటీలు, 66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు,మేరకు గ్రామ గ్రామాన బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ?4,000 ఫింషన్ ఇవ్వకుండా రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయల ఇవ్వకుండా మహాలక్ష్మి పథకం కింద కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం, మహిళలకు 2500 ఇవ్వకుండా సంవత్సరం కాలంగా ఒక్క ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వకుండా డిక్లరేషన్ల పేరుతో ఓట్లు దండుకొని 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక అర్హత లేదని వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి, ఏడుముల ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ఆకుల సైదులు సీనియర్ నాయకులు చిన్న చలమయ్య, డొంకని రాజు గౌడ్, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్, మేకల పాండు, కానుగంటి భాస్కర్, శ్రీకాంత్ నాయక్, గోనె కృష్ణ, భీమారం కనకయ్య, చాంద్ పాషా బిక్షపతి, అశోక్, గణేష్, మోహన్, కృష్ణ, వేణు, బాను, వెంకటేష్, జంగయ్య, రాము, విజయ్, మల్లేష్, ప్రభాకర్, ప్రసాద్, శోభన్ బాబు, నరసింహ పాల్గొన్నారు.

# విద్య వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ మాలతి ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల సందర్భంగా మండలంలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. మొదటి బహుమతి క్రాంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాసాలమర్రి, ద్వితీయ బహుమతి జానకి కస్తూరిబా పాఠశాల రాంపూర్, తృతీయ బహుమతి భవిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంధ మల్ల విద్యార్థులు గెలుపొందినట్లు తెలిపారు. ఈరోజు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు పంపనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, సి ఆర్ పి లు భాస్కర్, చందర్ ,వీరస్వామి, శారద, ఎమ్మార్సీ సిబ్బంది శ్రీనివాస్, నవిత, ఎండి జహంగీర్, విద్యార్థులు పాల్గొన్నారు